ధైర్యంతో "నేనేం చేశానని నాపై చెయ్యి చేసుకొన్నారు"అని అరచింది. "ఇంకేం చెయ్యాలే. నిన్ను చదివించినందుకు నా పరువు గంగపాలు చేశావే". నాన్న చేతిలో లెటరు చూసేటప్పటికిగాని లైటు వెలగలేదు సరోజకు. వెంటనే చిరు నవ్వుతో "అడ్రసు చూడండి నాన్నగారూ!" అన్నది ఆయన అడ్రసు చూడడానికి వెను కకు తిప్పారు. "ఇన్‌లాండ్ లెటరును సి. హెచ్. పద్మని, డాటర్ ఆఫ్ ..." ఈసారి తెల్లబోవడం ఆయనవంతయింది.

అంకితం నా ప్రియమైన దైవం "సాయి"కి

మాది చిన్న పల్లెటూరు. అందరూ ఏటా వుత్సాహంగా గణపతి నవరాత్రులు, దేవీ నవరాత్రులు మా ఊళ్ళో జరుపు కుంటారు. నవరాత్రులలో పందిట్లో నాట కాలు, బుర్రకథలు, పురాణ కాలక్షేపాలు జరుగుతుంటాయి. ఈ సంవత్సరం దేవీ నవరాత్రులకి ఆ రోజున "ప్రతిభా నాట్య మండలి" వారి "వీర బొబ్బిలి" నాటకం నటకులంతా ప్రొద్దుట పది గంటలకే చేరు కున్నారు. ఉన్నట్లుండి సాయంకాలం ఆరు గంటలకి పాపారాయుడు వేషం ధరించే నటుడికి నూటనాలుగు డిగ్రీల జ్వర మొచ్చింది. నాట్య మండలి వారికి కంగారు పుట్టింది. ఈ గండం గడిచేదెట్లాగ! ఊళ్ళో వాళ్ళంతా నాటకం ఆగిపోతుందే మోనని భయపడుతున్నారు. పొరుగూళ్ళనుంచి కూడా జనం తండోప తండాలుగా వచ్చారు. వాళ్ళతో బాటుగా పోలయ్య కూడా ఒచ్చాడు. అతడప్పుడప్పుడు వీధి నాటకాల్లో చిన్నచిన్న వేషాలేస్తుంటాడు. ఊళ్ళోవాళ్ళకిగాని నాట్యమండలి వారికి గాని దిక్కుతోచటం లేదు మెల్లిగా పది మంది పెద్దలు పోలయ్య చుట్టూ చేరి పాపా రాయుడు వేషం వెయ్యటానికొప్పించారు.

రాత్రి తొమ్మిదిన్నర దాటింది. జన మంతా పందిట్లో చేరేరు. నాటకం మొద




లైంది. సాగుతోంది. సందర్భానుసారంగా యుద్ధంలో రంగారావు, వెంగళరావు మర ణించిన అనంతరం తాండ్ర పాపారాయుడు (పోలయ్య) స్టేజిమీది కొచ్చాడు. రాచరి కపు దుస్తులు. బుగ్గమీసాలు, చింతనిప్పు ల్లాంటి కళ్ళతో కత్తి తిప్పుకుంటూ "పులి, బొబ్బిలి పులి. నేనే తాండ్ర పాపారా యుడ్ని! ఏడీ విజయరామరాజు? ఆ నీచు డెక్కడ? శత్రువులతో చేతులు కలిపి, వీర బొబ్బిలిని నాశనం చేస్తావా? నేటితో నీ ఆయువు మూడింది. నీ గుండె చీల్చేస్తా! రక్తం తాగేస్తా. నిన్ను నరికి పోగులెడతా. ఇదిగో! యీ కత్తి నీ గుండెల్లో దిగు పోతుంది. రా! రా! విజయరామరాజా! రా!" అని అరిచాడు.

ఆతర్వాత ఏం చెప్పాలో.ఏం చెయ్యాలో పోలయ్యకి తోచలేదు. కర్టెను దగ్గర కెళ్ళి నిలబడ్డాడు. ప్రాంప్టరు మాట అతనికి విన పడలేదు "ఆ తర్వాత ఏమంటాడు?" అని పైకే అనేశాడు పోలయ్య. ఆ మాట అందరికీ వినపడింది.

ఆ వూరి పెద్దకాపు ముందు వరసలోనే వున్నాడు. "ఆదే మంటే నీకెందుగ్గాని. నీ కత నువ్వు కానియ్యేసే" అన్నాడు.

అందరూ ఘొల్లుమని నవ్వేశారు.

—డి. వి. శ్రీరామమూర్తి


# ఋణము లభించును

తనఖాలు, తాకట్టులు, గ్యారంటర్లు అవ సరము లేకుండగను మరియు తనఖాలు, తాకట్టులు, గ్యారంటర్లతోను వివిధ శ్రేణు లలో ఋణములు 10 సంవత్సరములలో తీర్చేటట్లు లభించును. వివరముల కొరకు స్టాంపులు అతికించిన స్వంత చిరునామా గల కవరుతో ఈ క్రింది అడ్రసునకు ఇంగ్లీషులో వ్రాయండి.

BOX NO. 114,
℅ ANDHRAJYOTI WEEKLY,
VIJAYAWADA-520 010 (A. P)

## వెలువడినవి!

డీలక్స్ వారి నూతన ప్రచురణలు

ఆర్. సంధ్యాదేవి
వెన్నెల తీరాలు డైరెక్ట్ నవల ______ రూ: 17.00

కొమ్మూరి వేణుగోపాలరావు
డాక్టరుగారి భార్య డైరెక్ట్ నవల ______ ,, 20.00
జాబిలి లేని జాబిలి ______ ,, 12.50
'వీరంతి ______ ,, 14.00

బి. ప్రసన్నలక్ష్మి
బ్రహ్మముడి డైరెక్ట్ నవల ______ ,, 20.00

జి. బి. రామం
బంగారువదిన ______ ,, 12.00

పొటిబండ్ల విజయలక్ష్మి
తెలిసి చేసిన పాపం ______ ,, 10.00
భావరాగాల సెయ్యసంస్కృతి ______ ,, 8.00

ధూళిపాళ రామమూర్తి
భగవద్గీత - బైబుల్ - ఖురాన్ ______ ,, 20.00

మీరు చదివారా!
కాశీమజిలీకథలు 12 భాగాలు ఒక్కొక్కభాగం ______ ,, 20.00

డీలక్స్ పబ్లికేషన్స్
ఏలూరురోడ్, విజయవాడ-2

PRAGATHI